క్లుప్తంగా

వైభవంగా గణపతి ఆలయ వార్షికోత్సవం



హోమం చేస్తున్న వేద పండితులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నెలోని రాయగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలోని, గణపతి, నవగ్రహ ఆలయం 42వ వార్షికోత్సవాలు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం గ్రామ పురోహితులు మెట్టు రాములు శర్మ, ఉమాశంకర్ శర్మ ఆధ్వర్యంలో దేవతామూర్తులకు అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద హోమం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్మాత జ్యోతి, సుదర్శనం దంపతులు, ఆలయ భజన మండలి సభ్యులు, గ్రామస్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు జరిపించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మ్యాట్, కార్పెట్ల పంపిణీ



కార్పెట్లు పంపిణీ చేస్తున్న దాతలు

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యార్థుల సౌకర్యార్థం మండలంలోని మహమ్మద్‌నగర్ గ్రామ మాజీ సర్పంచ్ దివ్య, టమాటా రైతు మహిపాల్‌రెడ్డి ఉన్నత పాఠశాలతో పాటు, పంచాయతీ పరిధిలోని ఆరు అంగన్‌వాడీ కేంద్రాలకు మ్యాట్లు, కార్పెట్లు పంపిణీ చేవారు. సోమవారం గ్రామస్తుల సమక్షంలో అంగన్‌వాడీ టీచర్లకు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, అనూష, ఇందిర, నాయకులు వెంకన్న, జగన్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం



విద్యార్థినిని అభినందిస్తున్న గ్రామస్తులు

చిన్నశంకరంపేట(మెదక్): రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు మండలంలోని మడూర్ గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి రాజమల్లును సోమవారం గ్రామస్తులు సన్మానించారు. చేగుంట మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో రాజమల్లు ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు సత్కరించి, అవసరమైన నగదును అందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు భూపాల్, రమేశ్, బస్వరాజ్, వేణు, రమేశ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గృహిణి మృతి



ఇందిరమ్మ (ఫైల్)

శివ్వంపేట(నర్సాపూర్): చికిత్స పొందుతూ గృహిణి మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన గుండు ఇందిరమ్మ(38) కొంత కాలం నుంచి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులతో 19న పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా సోమవారం ఆస్పత్రిలో మృతిచెందింది. ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రాయిలాపూర్ తండాలో..



రోజా(ఫైల్)

కౌడిపల్లి(నర్సాపూర్): కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడిన మహిళ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాయిలాపూర్ తండాకు చెందిన హలావత్ రోజా, పరశురాం భార్యాభర్తలు అప్పుడప్పుడు గొడవ పడుతుండేవారు. గత శనివారం రాత్రి గొడవ జరగగా.. రోజా పొలం వద్దకు వెళ్లి గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. దీంతో అక్కడే చికిత్స పొందుతూ రోజా మృతి చెందింది. కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



చిన్నశంకరంపేటలో కృష్ణుడి ఊరేగింపులో ..



కొల్చారం(నర్సాపూర్): రంగంపేట సరస్వతీ శిశు మందిరంలో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫైజాబాద్‌లో నృత్యం చేస్తున్న చిన్నారులు



శివ్వంపేట(నర్సాపూర్): గుండ్లపల్లిలో..



జగ్గంపేటలో ఉట్టికొడుతున్న చిన్నారి కృష్ణుడు

గోవిందా! గోపాలా! గోకులనందనా..

జిల్లా వ్యాప్తంగా సోమవారం భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో చిన్నారులు కృష్ణుడి, గోపికల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. అలాగే విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. కృష్ణాష్టమి పండుగ విశిష్టతను వివరించారు.



నిజాంపేటలో విద్యార్థుల ర్యాలీ



కొల్చారంలో..



అల్లాదుర్గంలో..



పెద్దశంకరంపేటలో ..



పాపన్నపేటలో..



మనోహరాబాద్‌లో..





కౌడిపల్లి(నర్సాపూర్): వెంకటాపూర్(బి)లో.. ..



వెల్దుర్తిలో..



నర్సాపూర్ రూరల్: వేడుకల్లో పిల్లలు



తూప్రాన్: ఉట్టికొడుతున్న చిన్నారి

శివ్వంపేట(నర్సాపూర్): సీతారాం తండాలో..

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని సర్దన జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 1998 – 99వ బ్యాచ్‌కు చెందిన ఎస్‌ఎస్‌సీ పూర్వ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు.

వర్షాల కోసం శివలింగానికి జలాభిషేకం



వెల్దుర్తి(తూప్రాన్): బండపై ఉంచిన పానకం సేవిస్తున్న భక్తులు



కొల్చారం(నర్సాపూర్): శివలింగాన్ని జలంతో నింపిన భక్తులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలో పంటలను రక్షించుకునేందుకు రైతులు ప్రతీక్షణం వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. మరోవైపు చెరువుల్లో, కుంటల్లో నీరు లేక మూగజీవాలకు తాగునీరు అందని పరిస్థితులు కనిపిస్తున్నాయి. వరుణ దేవుడి కటాక్షం కోసం మండలంలోని రంగంపేట గ్రామానికి చెందిన ప్రజలు సోమవారం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివలింగానికి జలాభిషేకం చేశారు. దేవాలయ ఆవరణలో సప్త భజన చేశారు.

భస్వాపూర్ మల్లన్నగుట్ట వద్ద..

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని భస్వాపూర్ మల్లన్నగుట్ట వద్ద పలు గ్రామాల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయం గర్భగుడిలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బండ(గుట్ట)పై పానకం ఉంచి భక్తిశ్రద్ధలతో సేవించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లేశం పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



మహ్మద్‌నగర్‌లో తులసీవ్రతం ఆచరిస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల పరిధిలోని మహ్మమ్మద్ నగర్‌లోని నామాల గుండు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మురళీధర అచారి తులసీ వ్రతం ఆచరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని, స్వామివారిని దర్శించుకొని, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

కూచారంలో స్వచ్ఛభారత్

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యువత సోమవారం సెలవుదినం కావడంతో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వీధులను శుభ్రం చేశారు. అనంతరం పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించి, డంప్ యార్డ్‌కు తరలించారు. దారి వెంట ఉన్న చెట్ల పాదులను శుభ్రం చేశారు.



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న యువత

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



కొల్చారంలో చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): ఆరు గ్యారంటీలు, రూ.2లక్షల రైతు రుణమాఫీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు. ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యమని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ పూర్తిచేసినా.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దుచేయడం దారుణమన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదలకాక పల్లెలు మురికికూపాలుగా తయారై ప్రజలు రోగాలబారిన పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, మండలాధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మహేశ్ పాల్గొన్నారు.

కొల్చారంలో..

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి సోమవారం 58 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, మాజీ ఎంపీపీ మంజుల, బీఆర్‌ఎస్ మండల నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, రాజాగౌడ్, సురేష్, పార్టీ యువజన నాయకులు సంతోష్ రావు, రవితేజా రెడ్డి, మురళీ గౌడ్, మల్లేశం పాల్గొన్నారు.

రహదార్లపై గుంతలు పూడ్చివేయిస్తాం



రోడ్డుపై నిలిచిన వరద నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): రహదార్లపై గుంతలు పూడ్చివేయిస్తామని మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలో సోమవారం మూడో వార్డులో మున్సిపల్ చైర్మన్ పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డుపక్కనే నిలిచిన వరద నీటిని పరిశీలించి, వెంటనే జేసీబీ సహాయంతో కాల్వ తీయించి తరలించారు. పట్టణంలోని అంతర్గత రహదార్లపై గుంతలను పూడ్చివేయిస్తామని హామీ ఇచ్చారు.

సంక్షిప్త వార్తలు

◆ నివాళి



కౌడిపల్లి(నర్సాపూర్): దివంగత మాజీ ఎమ్మెల్యే, సీపీఐ నాయకుడు చిలుముల విఠల్‌రెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. విఠల్‌రెడ్డి స్వగ్రామం కౌడిపల్లిలో కుటుంబ సభ్యులు, నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, నాయకులు సుహాసినిరెడ్డి, విమల, నిరంజన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపూర్‌లో..

నర్సాపూర్ రూరల్: మండలంలోని సీతారాంపూర్‌లో సోమవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కొరివి కృష్ణస్వామి జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జోగు మల్లేశం, మల్లేశం, భిక్షపతి, పెంటయ్య, పోచయ్య పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్: నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే సీపీఐ కురువృద్ధుడు దివంగత విఠల్‌రెడ్డి జయంతిని నిర్వహించారు. నర్సాపూర్‌లోని ఆయన విగ్రహానికి కుటుంబసభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోడలు చిలుముల సుహాసినిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

◆ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం



శివ్వంపేట(నర్సాపూర్): అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి విరాళం అందజేశారు. మండలంలోని పాంబండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు వెంకట్‌రామిరెడ్డి రూ.30 వేలు విరాళం సోమవారం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

◆ దళిత మోర్చా మండలాధ్యక్షుడిగా మహిపాల్



కౌడిపల్లి(నర్సాపూర్): మండల బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడిగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నీరుడి మహిపాల్ నియమితులయ్యారు. సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మహిపాల్‌ను నియమించినట్లు బీజేపీ మండలాధ్యక్షుడు రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

◆ ఎంపీని కలిసిన బీజేపీ నేతలు



ములుగు(గజ్వేల్): మెదక్ ఎంపీ రఘునందన్ రావును సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు చింతల అరుణ్‌కుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించాలని ఎంపీని కోరినట్లు తెలిపారు. ములుగు మండల కో–కన్వీనర్ సత్యంయాదవ్, క్రాంతి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

◆ వాహనాల తనిఖీ

దుబ్బాకటౌన్: దుబ్బాక సీఐ ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాకలో మిరుదొడ్డి, భూంపల్లి పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సదర్భంగా ఎస్‌ఐ గంగరాజు మాట్లాడుతూ నంబర్ ప్లేట్లులేని వాహనాలకు జరిమానా విధిస్తామన్నారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనాలపై నిఘా అమలు చేస్తున్నామని చెప్పారు. వాహనదారులు సరైన ప్రతాలను కలిగి ఉండాలని సూచించారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. సోమవారం శ్రావణమాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయ ఆవరణలోని కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.



పెద్దశంకరంపేట(మెదక్): కొప్పోల్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

శివాలయంలో అన్నపూజ

చేగుంట(తూప్రాన్): మండలంలోని వల్లభాపూర్ శివాలయంలో శ్రావణ సోమవార పూజల్లో భాగంగా అన్నపూజ చేశారు. ఈ సందర్భంగా శివలింగానికి అభిషేకం చేసి, అన్నపూజ నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు రాచప్ప, రాజు, చేగుంట, నార్సింగి గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



చేగుంట(తూప్రాన్): వల్లభాపూర్ శివాలయంలో అన్నపూజ చేస్తున్న భక్తులు